రేపు జేఎన్‌టీయూలో అంబేడ్కర్ వర్ధంతి

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- ఏర్పాట్లపై యూనివర్సిటీ డైరెక్టర్లతో చర్చించిన రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఈనెల 6వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు ప్రభుత్వ పెద్దలు హాజరుకానున్నట్లు బుధవారం యూనివర్సిటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో రిజిస్ట్రార్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తొలిసారి జేఎన్‌టీయూకు వస్తున్నందున యూనివర్సిటీకి సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారం కాని అంశాలను ప్రస్తావించేందుకు వీలుగా జేఎన్ ఆడిటోరియంలో లేదా వీఐపీ లాంజ్‌లో సమావేశం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు రిజిస్ట్రార్ సూచించారు. అలాగే, డిప్యూటీ సీఎంకు ఎన్‌ఎస్‌ఎస్ వలంటీర్లతో ఘనంగా(చప్పట్లతో) స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఎన్‌ఎస్‌ఎస్ సమన్వయకర్తలకు ఆ బాధ్యతలు అప్పగించారు.

డ్రైవర్ల కేటాయింపులో వివక్ష..

సమావేశం ముగుస్తుండగా యూనివర్సిటీలో డైరెక్టర్ల కార్లకు డ్రైవర్లను కేటాయించే విషయమై రిజిస్ట్రార్ వివక్ష కనబరుస్తున్నారంటూ కొందరు డైరెక్టర్లు ఆరోపణలు చేశారు. వాదోపవాదాలు తారాస్థాయికి చేరడంతో ప్రశాంతంగా మొదలైన సమావేశం కాస్తా రసాభాసగా మారింది. వర్సిటీ రెక్టార్ జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో కాసేపటికి గొడవ సద్దుమణిగింది. కాగా, రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన సమావేశానికి నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు.

యూజీడీ పైపులైన్ పనుల పరిశీలన


ఫూల్‌భాగ్ కాలనీలో యూజీడీ పైప్‌లైన్ పనులను పరిశీలిస్తున్న కార్పొరేటర్ రవీందర్‌రెడ్డి

బాలానగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): ఫూల్‌బాగ్‌కాలనీలో డ్రైనేజీ సమస్యను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నామని కార్పొరేటర్ ఆవుల రవీందర్‌రెడ్డి అన్నారు. ఫూల్‌బాగ్ కాలనీ డ్రైనేజీ నీరు సాఫీగా పోవడానికి గత ఏడాది నూతన పైపులైన్‌ను ఏర్పాటు చేసినట్టు కార్పొరేటర్ చెప్పారు. చివరి దశలో ఉన్న ఆ పనులను పరిశీలించేందుకే జలమండలి డీజీఎం శంశీర్‌తో కలిసి వచ్చినట్టు కార్పొరేటర్ తెలిపారు. డ్రైనేజీ పైప్‌లైన్ పనులు పూర్తయితే సమస్య పరిష్కరం అవుతుందని కార్పొరేటర్ కాలనీ వాసులకు స్పష్టం చేశారు. కార్యక్రమంలో ఫూల్‌భాగ్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు సభాపతిరెడ్డి, బీఆర్ఎస్ నాయకుడు మందడిసుధాకర్‌రెడ్డి, కృష్ణమూర్తి, త్రికోటేశ్వరరావు, అజీముద్దీన్, దిట్టకవి గౌతమ్, కాలనీవాసులు పాల్గొన్నారు.

మీ సేవా ఆపరేటర్‌పై దురుసు ప్రవర్తన

- వ్యక్తిపై పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు


పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేసిన మీసేవా సిబ్బంది


బాలానగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మీ సేవా కేంద్రాల్లో పనిచేస్తున్న ఆపరేటర్లకు రక్షణ లేకుండా పోతోందని మీసేవా ఎంప్లాయీస్ యూనియన్ నాయకులు తమ ఆవేదనను వ్యక్తం చేశారు. మంగళవారం సుచిత్రా మీసేవా కేంద్రంలో పని చేస్తున్న ఆపరేటర్‌పై దురుసుగా ప్రవర్తించి మీ సేవా కేంద్రంలోని ల్యాప్‌టాప్, ఐరీష్‌ను ధ్వంసం చేసినందుకు వారిపై చర్యలు చేపట్టాలని బుధవారం పేట్‌బషీరాబాద్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదును పరిశీలించిన సీఐ విజయ్‌వర్ధన్ సిబ్బందితో దురుసుగా ప్రవర్తించిన వారిపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చినట్టు యూనియన్ నాయకులు తెలిపారు. కార్యక్రమంలో మీసేవా ఎంప్లాయీస్ యూనియన్ అధ్యక్షుడు ఆర్. సురేశ్, జాయింట్ సెక్రెటరీ ఎడ్ల కవిత, బాలరాజు, ప్రకాశ్‌రాజు పాల్గొన్నారు.

చిన్మయదాస్‌పై కేసును ఉపసంహరించాలి


బంగ్లాదేశ్‌లో హిందులపై జరుగుతున్న దాడులను నిరసిస్తూ మోతీనగర్ కూడలిలో నినాదాలు చేస్తున్న 'హిందూ వాహిని', బీజేపీ కార్యకర్తలు

అల్లాపూర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కొద్ది నెలలుగా బంగ్లాదేశ్‌లో జరుగుతున్న దాడులకు, ఇస్కాన్ సంస్థ గురువు చిన్మయదాస్‌పై పెట్టిన దేశద్రోహం కేసుకు నిరసనగా 'హిందూ వాహిని' కూకట్‌పల్లి బాగ్ ఆధ్వర్యంలో ఆందోళన జరిపారు. బుధవారం సాయంత్రం మోతీనరగ్ ప్రధాన కూడలిలో జరిగిన ఈ నిరసన కార్యక్రమంలో మూసాపేట్ డివిజన్ కార్పొరేటర్ కొడిచర్ల మహేందర్ సహా పలువురు బీజేపీ కార్యకర్తలు పాల్గొని బంగ్లాదేశ్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. చిన్మయదాస్‌పై అన్యాయంగా పెట్టిన దేశద్రోహం కేసును బేషరతుగా ఎత్తివేయాలి 'హిందూ వాహిని' కూకట్‌పల్లి బాగ్ ప్రతినిధి డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీ.హెచ్. వెంకటరాం రెడ్డి, రమేష్, మల్లేష్ గౌడ్, శ్రీధర్, శ్రీనివాస్, శ్రీలత, రాధాకృష్ణ, డి.ఏ.ఎస్.డి.పసాద్, మాణిక్యం, రమేశ్, నాగరాజు, సాయి శ్రీకాంత్, వాసవి శోభరాజన్, మాణిక్యం బాబు, కేవి రాజు పాల్గొన్నారు.

బీజేపీ సంఘీభావ సభకు తరలిన నేతలు



ప్లకార్డులతో ఇందిరా పార్కు, సంఘీభావ సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు


సంఘీభావ సభకు వెళ్తున్న బీజేపీ నాయకులు

ఓల్డుబోయినపల్లి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): బంగ్లాదేశ్‌లో హిందువులపై జరుగుతున్న దాడిని ఖండించాలని బీజేపీ నాయకులు ముక్తం కంఠంతో తమ సంఘీ భావాన్ని వ్యక్తం చేశారు. బుధవారం భాగ్యనగర్ ఉత్సవ కమిటీ, హిందూ ఐక్యవేదిక ఆధ్వర్యంలో ఇందిరాపార్కు వద్ద బంగ్లాదేశ్ హిందువుల రక్షణకై చేపట్టిన సంఘీభావ సభకు బాలానగర్, ఓల్డుబోయినపల్లి, ఫతేనగర్ డివిజన్‌కు చెందిన బీజేపీ నాయకులు పెద్ద సంఖ్యలో తరలి వెళ్లారు. కూకట్‌పల్లి అసెంబ్లీ కన్వీనర్ శ్రీకర్‌రావు, మేడ్చల్ మల్కాజిగిరి అర్బన్ ఎగ్జిక్యూటీవ్ మెంబర్ సత్యమూర్తి, ఓల్డుబోయినపల్లి డివిజన్ బీజేపీ అధ్యక్షుడు సంతోష్, ఫతేనగర్ సీనియర్ నాయకుడు కంచ మహేందర్, గోపాల్ తదితరులు సభాస్థలికి తరలివెళ్లి ప్లకార్డులతో తమ సంఘీ భావాన్ని వ్యక్తం చేశారు.


జీహెచ్ఎంసీ పార్కు పక్కన తొలగించని చెట్ల కొమ్మలు


ఎల్‌ఐజీ గృహాల వద్ద


కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ రోడ్డులో..

ఎప్పుడు తొలగిస్తారు!

టీజీఎస్‌పీడీసీఎల్ బాలాజీనగర్ సెక్షన్ ఆపరేషన్స్ అధికారుల నిర్లక్ష్యం వల్ల కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ నివాసితులు ఇబ్బందులు పడుతున్నారు. జీహెచ్ఎంసీ పార్కు పక్కన, ఎల్‌ఐజీ గృహాల వద్ద, కేపీహెచ్‌బీ ఏడోఫేజ్ రోడ్డులో వారం రోజుల క్రితం చెట్ల కొమ్మలు కొట్టి వదిలేశారు. వాటిని తొలగించడకపోవడం కొందరు వీటిపైన చెత్తాచెదారం వేస్తున్నారని స్థానికులు చెబుతున్నారు.

వీధుల్లో అపరిశుభ్రంగా ఉన్నాయని కాలనీవాసులు వాపోతున్నారు. అధికారులు వాటిని తొలగించడంలేదని స్థానికులు తెలిపారు.

– కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి)

ఘనంగా ప్రజా పాలన విజయోత్సవాలు


వై జంక్షన్ వద్ద అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలవేసి నివాళులర్పిస్తున్న బండి రమేష్, సత్యం శ్రీరంగం

ఉత్సాహంగా 2కే రన్



ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా బుధవారం ఐడీఎల్ ట్యాంక్ వద్ద 2కే రన్‌ను జడ్జ్ అపూర్వ్ చౌహాన్ జెండా ఊపి ప్రారంభించారు. మూసాపేట్ డీసీ వంశీకృష్ణ, కూకట్‌పల్లి ఇన్‌చార్జి డీసీ ఉదయ్‌కుమార్‌లతో పాటు జంట సర్కిళ్ల ఉద్యోగులు, సిబ్బంది హాజరయ్యారు.

– కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి)

బాలానగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఏడాది పూర్తయిన సందర్భంగా కూకట్‌పల్లి కాంగ్రెస్ నాయకులు ప్రజా పాలన విజయోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కూకట్‌పల్లి ఇన్‌చార్జి బండిరమేష్ ఆధ్వర్యంలో వై జంక్షన్ వద్ద మంగళవారం రాత్రి ఈ వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా మొదట వై జంక్షన్ వద్ద ఉన్న అంబేడ్కర్ విగ్రహానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ సీనియర్ నాయకులతో కలిసి బండరమేష్, కేక్‌కట్ చేసి పంచిపెట్టారు. ఈసందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ... బీజేపీ, బీఆర్ఎస్ పార్టీ చెప్పిన అమలు చేయని హామీలను ఎండగడతామన్నారు. చార్జిషీట్ వేయాల్సి వస్తే మొదట ఈ రెండు పార్టీల పైనే వేయాలన్నారు. అధికారంలోకి వచ్చిన ఏడాదిలోపు రూ.53వేల కోట్ల రైతుల రుణమాఫీ చేసిన ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమే అని అన్నారు. ధనిక రాష్ట్రంగా ఉన్న తెలంగాణను రూ.8లక్షల కోట్ల అప్పుల పాలు చేసిన చరిత్ర కేసీఆర్‌దే అని ఆరోపించారు. టీపీసీసీ అధికార ప్రతినిధి సత్యం శ్రీరంగం మాట్లాడుతూ.. ఇంతకాలం అధికార మదంతో విర్రవీగిన బీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఒక్కసారిగా అధికారం కోల్పోవడంతో పాలు పోవడం లేదన్నారు. రేవంత్‌రెడ్డి రెక్కల కష్టం మీద ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అభాసుపాలు కానివ్వమన్నారు. కార్యక్రమంలో కూకట్‌పల్లి మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొండకింది పుష్పారెడ్డి, కాంగ్రెస్ నాయకులు పట్లోళ్ల నాగిరెడ్డి, తూమువేణు, శేరిసతీష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రావు, లక్ష్మయ్య, డివిజన్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



కూకట్‌పల్లి రైతుబజార్‌లో ధరలు

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కూకట్‌పల్లి రైతుబజార్‌లో కిలో కూరగాయల ధరలు ఇలా ఉన్నాయి. టమోట రూ.35, వంకాయ రూ.28, బెండకాయ రూ.35, పచ్చి మిర్చి రూ.28, బజ్జి మిర్చి రూ.35, కాకరకాయ రూ.26, బీరకాయ రూ.35, క్యాబేజీ రూ.25, బీన్స్ రూ.40, క్యారెట్ రూ.60, గోబి పువ్వు రూ.23, దొండకాయ రూ.28, చిక్కుడు కాయ రూ.45, గోరు చిక్కుడు రూ.28, బీట్‌రూట్ రూ.45, క్యాప్సికం రూ.60, ఆలుగడ్డ రూ.40, కీర రూ.20, దోసకాయ రూ.31, సొరకాయ రూ.20, పొట్లకాయ రూ.22, కంద రూ.60, ఉల్లిపొరక రూ.45, ఉల్లిగడ్డ రూ.49, మామిడి కాయ రూ.15-20, అరటికాయ రూ.8-9, చామగడ్డ రూ.35, ముల్లంగి రూ.4-5, చిలగడ దుంప రూ.35, గుమ్మడికాయ రూ.40, నిమ్మకాయలు రూ.50-60, మునగ కాయలు రూ.20-24, బొప్పాయి రూ.40, పుట్టగొడుగులు రూ.40, ఎండు మిర్చి రూ.220, అల్లం రూ.160, వెల్లుల్లి రూ.400, చింతపండు రూ.140, పండు మిర్చి రూ.80, ఉసిరి రూ.60, కరివేపాకు రూ.80, పర్వల్ రూ.40, పల్లికాయ రూ.65, లోబా రూ.45, ఆ కాకరకాయ రూ.95. పైన పేర్కొన్న ధరలు గురువారం ఉదయం 9.30 వరకు అందుబాటులో ఉంటాయి.

మురుగు మళ్లింపు పనులు వేగవంతం చేయాలి


మైసమ్మ చెరువు ప్రాంతంలో పర్యటిస్తున్న ఎమ్మెల్యే కృష్ణారావు, కార్పొరేటర్ సబీహ బేగం

అల్లాపూర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): అల్లాపూర్ డివిజన్ పరిధిలోని రాజీవ్ గాంధీ నగర్‌లో కూకట్‌పల్లి ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు బుధవారం పర్యటించారు. అల్లాపూర్ కార్పొరేటర్ సబీహా బేగం గౌసుద్దీన్‌తో కలిసి చిన్నమైసమ్మ చెరువు పరిసరాలను పరిశీలించారు. చెరువు కాలుష్యానికి గురికాకుండా చేపట్టిన భూగర్భ డ్రైనేజీ పనులను వేగవంతం చేయాలని ఆయన సూచించారు. చెరువు పరిసర కాలనీల ప్రజలు, అపార్టుమెంట్ల వాసులు తమ డ్రైనేజీని మైసమ్మ చెరువులోకి వదిలారని, దాంతో రాజీవ్‌గాంధీ నగర్ వాసులకు దోమల బెడద, దుర్వాసనతో ఇబ్బందులు పడుతున్నారని, మురుగు మళ్లింపు పనులు పూర్తయ్యా క ఆయా సమస్యలకు చెక్ పెట్టొచ్చన్నారు. కార్యక్రమంలో ఇరిగేషన్ ఏఈ లక్ష్మీనారాయణ, జీహెచ్ఎంసీ అధికారులు డీఈ శంకర్, ఏఈ రంజిత్, జలమండలి, సీవరేజ్ బోర్డు జనరల్ మేనేజర్ ప్రభాకర్, మేనేజర్ విలియం ప్రకాష్, వీరారెడ్డి, సయ్యద్ రియాజ్, సత్యం, రాంబాబు, అస్లాం, సలావుద్దీన్, మల్లేష్, బాబా, జ్ఞానేశ్వర్, రామ్‌రెడ్డి, కృష్ణ, మోయిన్, కమల్ పాల్గొన్నారు.

భూగర్భ డ్రైనేజీకి శాశ్వత పరిష్కారం ఎప్పుడు?

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): భూగర్భ డ్రైనేజీ సమస్యకు శాశ్వత పరిష్కారం ఎప్పుడు చూపుతారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు ప్రశ్నించారు. ఈ మేరకు కేపీహెచ్‌బీ డివిజన్ గోపాల్‌నగర్, బాలాజీనగర్ డివిజన్ కైత్లాపూర్ వద్ద డ్రైనేజీ సమస్యను కార్పొరేటర్ మందడి శ్రీనివాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావు, జలమండలి జీఎం ప్రభాకరరావుతో కలిసి ఎమ్మెల్యే క్షేత్రస్థాయిలో పరిశీలించారు. గత ప్రభుత్వ హయాంలో శంకుస్థాపన చేసినా పనుల్లో ఇప్పుడు ఎందుకు జాప్యం జరుగుతోందని జలమండలి ఎమ్మెల్యే అధికారులను ప్రశ్నించారు. పనులు వేగవంతం చేసి ప్రజలకు ఇబ్బదులు లేకుండా చూడాలని ఆదేశించారు. జలమండలి, ఇంజనీరింగ్ అధికారులు సమన్వయంతో పనిచేస్తే సత్ఫలితాలు వస్తాయన్నారు. సమస్య ఏదైనా ఉంటే తన దృష్టికి తేవాలే కానీ పనుల్లో వేగం తగ్గిస్తే సరికాదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రాజేష్ రాయ్, బత్తుల హరిబాబు తదితరులు పాల్గొన్నారు.

అబద్ధపు హామీలతో అధికారం చేపట్టిన కాంగ్రెస్

- ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు

హైదర్‌నగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కాంగ్రెస్ పార్టీ అబద్ధపు మాటలు నమ్మి మోసపోయిన ప్రజలు తిరిగి మళ్లీ బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. బుధవారం హైదర్‌నగర్ డివిజన్‌కు చెందిన ఉద్యమకారులు శ్రీకాంత్, కూకట్‌పల్లి డివిజన్ మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణతో పాటు 50 మంది ముఖ్య నాయకులు కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. హామీలతో పేద ప్రజలను మోసం చేసి కాంగ్రెస్ పార్టీకి ప్రజలు బుద్ధి చెప్పే రోజులు త్వరలోనే ఉన్నాయన్నారు. ప్రభుత్వం ఏర్పడి సంవత్సర కాలమైనా ఇప్పటి వరకు పెన్షన్లు పెంచలేదని, అందించాల్సిన సంక్షేమ పథకాలు అమలు చేయకుండా ఏడాది గడిచిందని ప్రభుత్వం విజయోత్స సభలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలను అర్థం చేసుకొని ఉద్యమకారులు, ప్రజలు తిరిగి బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని, మళ్లీ రాబోయేది కేసీఆర్ ప్రభుత్వమేనన్నారు. కార్యక్రమంలో కార్పొరేటర్ జూపల్లి సత్యనారాయణ, మాజీ కార్పొరేటర్ రంగారావు, సతీష్‌రావు, విష్ణు, రషీద్, రాము, షాదుల్లా, రవీందర్, బాలరాజుయాదవ్, రబ్బానీ, నరేందర్‌రెడ్డి, సాజిద్, రాంబాబు, వెంకట్‌రావు, షరీఫ్ పాల్గొన్నారు.

క్రెడిట్ కార్డు రివార్డ్ పాయింట్స్ పేరుతో బురిడీ

- నగరవాసి నుంచి రూ. 1.7 లక్షలు కొట్టేసిన నేరగాళ్లు

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోత): క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్ల పేరుతో మోసపూరితమైన లింకులు పంపిన సైబర్ నేరగాళ్లు నగరానికి చెందిన వ్యక్తి ఫోన్ హ్యాక్ చేసి రూ.1.77 లక్షలు కొల్లగొట్టారు. పోలీసుల వివరాల మేరకు.. నగరానికి చెందిన 32ఏళ్ల వ్యక్తికి గుర్తుతెలియని నంబర్ నుంచి ఓ లింక్ వచ్చింది. క్రెడిట్ కార్డు రివార్డు పాయింట్స్ అని ఉండటంతో బాధితుడు ఆ లింకుపై క్లిక్ చేశాడు. వెంటనే ఫోన్‌లో ఆర్‌బీఐ రివార్డ్స్ యాప్ ఇన్‌స్టాల్ అయింది. అందులో సూచించిన విధంగా క్రెడిట్ కార్డు వివరాలు నమోదు చేసి వెంటవెంటనే వచ్చిన ఓటీపీలను ఎంటర్ చేశాడు. అనంతరం నిమిషాల వ్యవధిలోనే అతని క్రెడిట్ కార్డు నుంచి రూ.1,77,580 డెబిట్ అయ్యాయి. కార్డు నుంచి డబ్బులు డెబిట్ అయినట్లు గుర్తించిన బాధితుడు వెంటనే సిటీ సైబర్ క్రైమ్ పోలీసులకు ఫిర్యాదు చేశాడు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మహిళలు ఆర్థికంగా ఎదగాలి

కేపీహెచ్‌బీకాలనీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే తమ లక్ష్యమని ఎమ్మెల్యే మాధవరం కృష్ణారావు అన్నారు. ఈ మేరకు మాజీ సీఎం కొణిజేటి రోశయ్య జ్ఞాపకార్థం సీల్‌వెల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలల పాటు కుట్టు మిషన్ శిక్షణ కార్యక్రమాన్ని బుధవారం కార్పొరేటర్ మందడి శ్రీనవాసరావు, మాజీ కార్పొరేటర్ బాబురావులతో కలిసి కేపీహెచ్‌బీలోని శ్రీ వాసవీ కన్యకాపరమేశ్వరి ఆలయ ప్రాంగణంలో ఎమ్మెల్యే ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ... మూడు నెలలు శిక్షణ పూర్తిచేసుకుంటే 125 మిషన్లు ఇస్తామనడం సంతోషంగా ఉందని, ఇంకా ఎక్కువమంది ఉంటే మరో 25 మిషన్లను తాను సొంత నిధులతో ఇస్తానన్నారు. ఇప్పటి వరకు తాను 5వేల మందికి కుట్టుమిషన్లు ఇచ్చానని, మహిళలు స్వయం ఉపాధికి బాటలు వేస్తున్నారన్నారు. శిక్షణతో పాటు నేర్చుకున్న మహిళలకు ఆర్డర్లు ఇప్పించే బాధ్యతను కూడా తీసుకోవాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో వాసవీ కన్యకాపరమేశ్వరి టెంపుల్ చైర్మన్ చెరుకు కుమారస్వామి, ఉప్పల చంద్రశేఖర్ గుప్తా, పుల్లయ్య గుప్తా, వెంకట రమణ తదితరులు పాల్గొన్నారు.

జల్సాల కోసం చోరీలు

- నిందితుడి అరెస్ట్
- కారు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం



కేసు వివరాలు వెల్లడిస్తున్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు, పక్కన క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి తదితరులు

చాదర్‌ఘాట్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం చోరీలు చేస్తున్న వ్యక్తిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి చోరీ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. గోల్కొండ ఫోర్ట్ వద్ద నివసిస్తున్న సయ్యద్ సాహిల్ కారు డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడడంతో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో వాహనాలను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌ల పరిధుల్లో వాహనాల దొంగతనాల కేసుల్లో అరెస్ట్ అయి జైలుకెళ్లాడు. అయినా అతడి తీరులో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. సాహిల్ దొంగిలించిన యమహా బైక్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. వాహన పత్రాలను చూపించకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా.. చైతన్యపురి పీఎస్ పరిధిలో రెండు వాహనాలు, దోమలగూడలో మరో రెండు, మాదాపూర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్టు అంగీకరించాడు. అతడి నుంచి కారు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ.15 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సాహిల్‌పై 17 కేసులున్నాయన్నారు. క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ర్యాష్ డ్రైవింగ్..

- ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు
- రెండు బైక్‌లు ధ్వంసం


సఫ్రాన్ మహమూద్


ప్రమాదానికి కారణమైన కారు

మంగళ్‌హాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ కేఫ్ వద్ద ఇటీవల ర్యాష్‌డ్రైవింగ్ కారణంగా ఎనిమిది మంది గాయపడిన సంఘటన మరవక ముందే మల్లేపల్లిలో మరో సంఘటన జరిగింది. కళాశాల వద్దకు అతివేగంగా వచ్చిన ఓ కారు ఏకంగా వాహనాలపైకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సెవన్ టూంబ్స్ రోడ్డులోని గుషన్ ఈ సర్దార్ వద్ద నివాసం ఉండే సఫ్రాన్ మహమూద్(19) బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో మల్లేపల్లిలోని అన్వర్ ఉల్ ఉలూం కళాశాల వద్దకు తన కారులో అత్యంత వేగంగా వచ్చాడు. కళాశాల ముందు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్కు చేసి ఉన్నాయి. ఇంతలో కారు అతివేగంగా వచ్చి బ్రేక్ వేయడంతో స్థానిక యువకులు ఒక్కసారిగా కారువైపునకు పరుగులు తీశారు. దీంతో ఆందోళనకు గురైన సఫ్రాన్ మహమూద్ వెంటనే రివర్స్ గేరు వేసి అతివేగం గా కారును మరోమారు నడిపాడు. రెండు ద్విచక్ర వాహనాలపైకి కారు దూసుకెళ్లడంతో ధ్వంసమయ్యాయి. అనంతరం కారును ఆపకుండా అక్కడి నుంచి ఉడాయించాడు. దీంతో కళాశాల విద్యార్థులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కారు నంబర్ ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. కారు అద్దాలకు నల్ల స్టిక్కర్లు ఉండడంతో లోపలి వారిని చూడలేదని స్థానికులు తెలిపారు. ఈప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిలోఫర్ ఘటన మరవక ముందే మరో ఘటన చోటు చేసుకోవడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

వేర్వేరు ప్రాంతాల్లో ముగ్గురి అదృశ్యం




పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మతి స్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న బాలకృష్ణ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా అతడు మద్యానికి బానిస కావడంతో పాటు మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బాలకృష్ణ భార్య హేమలత బుధవారం అతని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

భార్యతో గొడవ పడి..



పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవ పడి వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బాలాజీహిల్స్‌లో నివసించే మహేందర్ తన భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. బుధవారం మహేందర్ భార్య శిరీష పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

మరో ఘటనలో షేక్ హుస్సేన్..



పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మరో ఘటనలో హేమానగర్‌కు చెందిన షేక్ హుస్సేన్ అదృశ్యమైనట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు. ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి రాకపోవడంతో అతడి కోసం అన్నిచోట్లా గాలించారు. ఎంతకీ ఆచూకీ లభించకపోవడంతో బుధవారం వారి బంధువులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

సమస్యలను పరిష్కరించండి



కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు షేక్ కాసీంను సన్మానిస్తున్న ఎమ్మెల్యే గాంధీ

హైదర్‌నగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గుల్‌మొహర్ పార్కుకాలనీలో సమస్యలను పరిష్కరించాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు బుధవారం ఎమ్మెల్యే అరెకపూడి గాంధీని ఆయన నివాసంలో కలిసి వినతిపత్రం అందజేశారు. కాలనీలో అంతర్గత రహదారులు గుంతల మయంగామారాయని, నూతన సీసీరోడ్లు వేయాలని కాలనీ సంక్షేమ సంఘం సభ్యులు ఎమ్మెల్యేకు విజ్ఞప్తి చేశారు. సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. కాలనీలోని పార్కుకు నిర్వహణకు బెస్ట్‌పార్కు అవార్డు రావడంతో కాలనీ అధ్యక్షుడు షేక్‌కాసీంను సత్కరించి అభినందించారు. కార్యక్రమంలో కాలనీ అసోసియేషన్ ప్రతినిధులు ఆనంద్‌కుమార్, మోహన్‌రావు, వెంకటేశ్వర్లు, విల్సన్, కిరణ్, వెంకట్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సమాజ సేవకులకు సన్మానం



మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీనివాసరావు

హైదర్‌నగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): హైదర్‌నగర్ డివిజన్ నిజాంపేట్ రోడ్డులో ఉన్న చైతన్య టెక్నోస్కూల్‌లో బుధవారం సమాజ సేవకుల సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ నార్నె శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరై సమాజ సేవకులను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థి దశలోనే సమాజ సేవకులను గౌరవించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

ఎన్‌ఎఎస్ పరీక్షల నిర్వహణను పరిశీలించిన విజయలక్ష్మి



పరీక్ష రాస్తున్న విద్యార్థులతో మాట్లాడుతున్న విజయలక్ష్మి

రాయదుర్గం, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): రాష్ట్ర వ్యాప్తంగా బుధవారం జరిగిన ఎన్ఏఎస్ (నేషనల్ ఎచ్చుమెంట్ సర్వే) పరీక్షల నిర్వహణను రాష్ట్ర పరిశీలకులు విజయలక్ష్మి సందర్శించారు. ఇందులో భాగంగా గచ్చిబౌలి కేశవ్‌నగర్‌లోని ఎంపీపీ పాఠశాల, గోపన్‌పల్లి తండా, సిద్ధిఖ్‌నగర్‌లోని ఎంపీపీఎస్ పాఠశాలలను ఆమె పరిశీలించారు. విద్యార్థుల ప్రశ్నాపత్రాలను వారు రాసే విధానాన్ని అడిగి తెలుసుకున్నారు. ఆమెతో పాటు ఎంఈవో వెంకటయ్య ఉన్నారు.

బాధిత గుడిసెవాసులకు పరామర్శ

మియాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మియాపూర్ సుభాష్‌చంద్రబోస్‌నగర్‌లో ఆకస్మికంగా సంభవించిన అగ్ని ప్రమాదానికి గురైన గుడిసెలను కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ నాయులతో కలిసి పరిశీలించారు. ప్రభుత్వం నుంచి సహాయం త్వరగా అందేలా చూస్తామని ధైర్యం చెప్పారు. కార్యక్రమంలో నాయకులు సంతోష్‌కుమార్, కొండల్, లక్ష్మయ్య, రవి, కాలనీ వాసులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న కార్పొరేటర్ శ్రీకాంత్

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



మహా పడిపూజలో పాల్గొన్న ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మియాపూర్ డివిజన్‌లోని లోహియ కన్వెన్షన్‌హాల్‌లో చేగూరి సాయికుమార్‌గౌడ్ గురుస్వామి ఆధ్వర్యంలో బుధవారం నిర్వహించిన అయ్యప్ప స్వామి మహా పడిపూజకు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ హాజరై స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో స్థానికులు లక్ష్మీనారాయణగౌడ్, బాలింగ్ గౌతమ్‌గౌడ్, శ్రీనివాస్‌యాదవ్, కరుణాకర్ గౌడ్, ప్రసాద్, ప్రకాశ్‌గౌడ్, కృష్ణగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వేర్వేరు ప్రాంతాల్లో ఇద్దరి అదృశ్యం



పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యమైన ఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. బోడుప్పల్‌లో నివాసం ఉంటున్న బాలకృష్ణ కూలి పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. గత కొంత కాలంగా అతడు మద్యానికి బానిస కావడంతో పాటు మతిస్థిమితం కోల్పోయాడు. ఈ క్రమంలో భార్యతో గొడవ పడి ఇంట్లో నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. బంధువుల వద్ద ఆరా తీసినా ఫలితం లేకపోవడంతో బాలకృష్ణ భార్య హేమలత బుధవారం అతని పోలీసులకు ఫిర్యాదు చేసింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు మేడిపల్లి పోలీసులు తెలిపారు.

భార్యతో గొడవ పడి..



పీర్జాదిగూడ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): భార్యతో గొడవ పడి వ్యక్తి అదృశ్యమైన సంఘటన మేడిపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. మేడిపల్లి పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. వెస్ట్ బాలాజీహిల్స్‌లో నివసించే మహేందర్ తన భార్యతో గొడవ పడి ఇంటి నుంచి వెళ్లిపోయి తిరిగిరాలేదు. తెలిసిన వారి వద్ద, బంధువుల వద్ద ఆరా తీసినా ఆచూకీ లభించలేదు. బుధవారం మహేందర్ భార్య శిరీష పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

ఇరుకు రోడ్లతో ట్రాఫిక్ ఇక్కట్లు

- పీజేఆర్ స్టేడియం నుంచి లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు నిత్యం ట్రాఫిక్‌జామ్
- రోడ్డు చిన్నదిగా ఉండటమే కారణం
- విస్తరించాలని కోరుతున్న వాహనదారులు



పీజేఆర్ స్టేడియం వద్ద ఇరుకుగా ఉన్న రహదారి

చందానగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): చందానగర్ డివిజన్ పరిధిలోని పీజేఆర్ స్టేడియం నుంచి లింగంపల్లి రైల్వే బ్రిడ్జి వరకు రహదారి ఇరుకుగా ఉండంటంతో వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నిత్యం గచ్చిబౌలి, నానక్‌రాంగూడ, ఐటీ కారిడార్లకు చందానగర్, గంగారం, మదీనగూడకు చెందిన వాహన దారులు పీజేఆర్ స్టేడియం నుంచి శివాజీనగర్ మీదుగా లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి నుంచి వెళ్తుంటారు. పీజేఆర్ స్టేడియానికి ఆనుకుని ప్రహరీగోడ ఉండటంతో ఒక్క వాహనం వెళ్లేందుకు మాత్రమే అవకాశం ఉంది. దీంతో ఈ మార్గంలో నిత్యం ట్రాఫిక్‌జామ్ అవుతుండటంతో వాహనదారులతో పాటు స్థానిక కాలనీల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. బీహెచ్‌ఈఎల్ వద్ద జాతీయ రహదారి, ఫ్లైఓవర్ నిర్మాణ పనులు జరుగుతుండటంతో ఆ మార్గం గుంతలతో అధ్వానంగా మారింది. దీంతో బీహెచ్‌ఈఎల్ చౌరస్తా నుంచి లింగంపల్లి అండర్ బ్రిడ్జి వరకు వాహనాల రద్దీతో ట్రాఫిక్ స్తంభించడంతో చందానగర్ పీజేఆర్ స్టేడియం మీదుగా వెళ్తున్నారు. ఈ క్రమంలో అండర్ బ్రిడ్జి నుంచి పీజేఆర్ స్టేడియం వరకు ట్రాఫిక్‌తో నరకం చూస్తున్నామని వాహనదారులు వాపోతున్నారు. ఈ సమస్యపై గతంలో అనేకసార్లు ఎమ్మెల్యే గాంధీకి స్థానికులు ఫిర్యాదు చేసినా ఎలాంటి ఫలితం లేదు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు దృష్టిసారించి రోడ్డును విస్తరించాలని ప్రజలు కోరుతున్నారు.

రోడ్డును విస్తరించాలి

పీజేఆర్ స్టేడియం నుంచి లింగంపల్లి బ్రిడ్జి వరకు రోడ్డును విస్తరించాలి. స్టేడియం గోడ కొంతమేర తగ్గిస్తే రోడ్డు విస్తరణకు అవకాశం ఉంటుంది. రోడ్డు ఇరుకుగా మారడంతో నిత్యం వాహనదారులు ప్రమాదాల బారిన పడుతున్నారు. అయితే భారీ వాహనాలు రాకుండా కమాన్ ఏర్పాటు చేసి హెచ్చరిక బోర్డులు పెట్టాలి.

మహిళల అభివృద్ధితోనే ప్రపంచ సంక్షేమం



విద్యార్థినులకు జ్ఞాపికలను అందజేస్తున్న గవర్నర్

చందానగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): మహిళల అభివృద్ధి, వారి స్థితిగతుల మెరుగుదలపైనే ప్రపంచ సంక్షేమం ఆధార పడి ఉంటుందని గవర్నర్ జిష్ణుదేవ్‌వర్మ అన్నారు. చందానగర్‌లోని మహిళ దక్షిత సమితి విద్యా సంస్థను బుధవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా నిర్వహించిన స్వాగత్ ఉత్సవ్ కార్యక్రమానికి గవర్నర్ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. ఓ మహిళ విద్యావంతురాలు అయితే ఆ కుటుంబం మొత్తం చదివినట్లేనని ఆయన పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రభుత్వం అందించే సహకారంతో బాలికల అక్షరాస్యత పెరిగేలా చూడాలని సూచించారు. గ్రామీణ ప్రాంతాల్లో ఉన్నత విద్యకు దూరమైన బాలికలను గుర్తించి వారికి విద్యాబోధన చేస్తున్న సుమన్ మహిళా దక్షిత సమితి సంస్థ సేవలు అభినందనీయమన్నారు. అనంతరం నర్సింగ్ కళాశాల తరగతి గదులను ఆయన పరిశీలించి కాసేపు విద్యార్థులతో ముచ్చటించారు. కళాశాలలో చదివి వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి గవర్నర్ జ్ఞాపికలు, ప్రశంసాపత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో మహిళా దక్షిత సమితి గ్రూప్ చైర్మన్ బిజయ్ మందాని, రిటైర్డ్ ఐఏఎస్ అధికారి వినోద్ కె.అగర్వాల్, పారిశ్రామికవేత్త ప్రకాశ్ తదితరులు పాల్గొన్నారు.



కార్యక్రమంలో పాల్గొన్న సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులతో ఎమ్మెల్యే గాంధీ

సీఎంకు కృతజ్ఞతలు: ఎమ్మెల్యే గాంధీ

మియాపూర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): హైదరాబాద్ రైసింగ్ ఉత్సవం కార్యక్రమంలో శేరలింగంపల్లి నియోజకవర్గం అభివృద్ధికి రూ.1606కోట్లతో నిధులతో చేపట్టనున్న పలు అభివృద్ధి పనులకు సీఎం రేవంత్‌రెడ్డి శంకుస్థాపన చేసినందుకు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజా పాలన విజయోత్సవాల్లో భాగంగా హైదరాబాద్ రైసింగ్ ఉత్సవంలో భాగంగా బుధవారం నెక్లెస్‌రోడ్డు హెచ్‌ఎండీఏ మైదానంలో నిర్వహించిన కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు, ఎమ్మెల్యే అరెకపూడి గాంధీ పాల్గొన్నారు.

ర్యాష్ డ్రైవింగ్..

- ద్విచక్రవాహనాలపైకి దూసుకెళ్లిన కారు
- రెండు వాహనాలు ధ్వంసం



సఫ్రాన్ మహమూద్

మంగళ్‌హాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): నిలోఫర్ కేఫ్ వద్ద ఇటీవల ర్యాష్‌డ్రైవింగ్ కారణంగా ఎనిమిది మంది గాయపడిన సంఘటన మరవక ముందే మల్లేపల్లిలో మరో సంఘటన జరిగింది. కళాశాల వద్దకు అతివేగంగా వచ్చిన ఓ కారు ఏకంగా వాహనాలపైకి దూసుకెళ్లింది. వివరాల్లోకి వెళ్తే.. టోలీచౌకి సెవన్‌టూంబ్స్ రోడ్డులోని గుషన్ ఈ సర్దార్ వద్ద నివాసం ఉండే సఫ్రాన్ మహమూద్(19) బుధవారం ఉదయం 8.30 గంటల సమయంలో మల్లేపల్లిలోని అన్వర్ ఉల్ ఉలూం కళాశాల వద్దకు తన హోండా సిటీ కారులో అత్యంత వేగంగా వచ్చాడు. కళాశాల ముందు ప్రధాన రోడ్డుకు ఇరువైపులా ద్విచక్రవాహనాలు పార్కు చేసి ఉన్నాయి. ఇంతలో కారు అతివేగంగా వచ్చి బ్రేక్ వేయడంతో స్థానిక యువకులు ఒక్కసారిగా కారువైపునకు పరుగులు తీశారు. దీంతో ఆందోళనకు గురైన సఫ్రాన్ మహమూద్ వెంటనే రివర్స్ గేరు వేసి అతివేగంగా కారును మరోమారు నడిపాడు. రెండు ద్విచక్రవాహనాలపైకి కారు దూసుకెళ్లడంతో ధ్వంసమయ్యాయి. అనంతరం కారును ఆపకుండా అక్కడి నుంచి ఉడాయించాడు. దీంతో కళాశాల విద్యార్థులు హబీబ్‌నగర్ పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కారు నంబర్ ఆధారంగా పోలీసులు నిందితుడిని అదుపులోకి తీసుకోవడంతో పాటు కారును స్వాధీనం చేసుకున్నారు. కారు అద్దాలకు నల్ల స్టిక్కర్లు ఉండడంతో లోపలి వారిని చూడలేదని స్థానికులు తెలిపారు. ఈ ప్రమాదంలో ఎవరికి ఎలాంటి గాయాలు కాలేదు. నిందితుడిపై కేసు నమోదు చేసి విచారణ చేపట్టినట్లు పోలీసులు పేర్కొన్నారు. నిలోఫర్ ఘటన మరవక ముందే మరో ఘటన చోటుచేసుకోవడంతో స్థానికంగా ఆందోళన వ్యక్తమవుతోంది.

నగరంలో హ్యుందాయ్ 'సేట్ ఆఫ్ ద ఆర్ట్ డీలర్‌షిప్‌లు'

- ఆర్‌సీపురం, షేక్‌పేట, నార్సింగ్‌ల్లో ప్రారంభం



హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): టెక్నాలజీ క్యాపిటల్ ఆఫ్ ఇండియాగా పేరుగాంచిన హైదరాబాద్‌లో 'సేట్ ఆఫ్ ద ఆర్ట్ డీలర్‌షిప్'లు ప్రారంభించడం ఎంతో సంతోషంగా ఉందని హ్యుందాయ్ మోటర్ ఇండియా లిమిటెడ్ సీఓఓ తరుణ్ గార్గ్ అన్నారు. నగరంలో ఫ్యుజన్ హ్యుందాయ్ ఆర్‌సీపురం, కున్ హ్యుందాయ్ షేక్‌పేట్, గీతా హ్యుందాయ్ నార్సింగ్ ప్రాంతాల్లో బుధవారం 'సేట్ ఆఫ్ ద ఆర్ట్ డీలర్‌షిప్'లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో షోరూమ్‌లు ప్రారంభించడం ద్వారా నగరవాసులతో చిరకాల బంధం ఏర్పర్చుకుంటున్నామని తెలిపారు. నగరం కేంద్రంగా దక్షిణాదిన మరిన్ని సేవా కేంద్రాలు ప్రారంభిస్తామని, త్వరలో హైదరాబాద్‌లో 50వ డీలర్‌షిప్ కార్యాలయాన్ని ప్రారంభిస్తామని ఈ సందర్భంగా వెల్లడించారు. కార్యక్రమంలో హ్యుందాయ్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

రేపు జేఎన్‌టీయూలో అంబేడ్కర్ వర్ధంతి

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- ఏర్పాట్లపై యూనివర్సిటీ డైరెక్టర్లతో చర్చించిన రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఈనెల 6వ తేదీన భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఘనంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు ప్రభుత్వ పెద్దలు హాజరుకానున్నట్లు బుధవారం యూనివర్సిటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో రిజిస్ట్రార్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తొలిసారి జేఎన్‌టీయూకు వస్తున్నందున యూనివర్సిటీకి సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారం కాని అంశాలను ప్రస్తావించేందుకు వీలుగా జేఎన్ ఆడిటోరియంలో లేదా వీఐపీ లాంజ్‌లో సమావేశం ఏర్పాటు చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు రిజిస్ట్రార్ సూచించారు. అలాగే, డిప్యూటీ సీఎంకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ఘనంగా(చప్పట్లతో) స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలకు ఆ బాధ్యతలు అప్పగించారు.

డ్రైవర్ల కేటాయింపులో వివక్ష..

సమావేశం ముగుస్తుండగా యూనివర్సిటీలో డైరెక్టర్ల కార్లకు డ్రైవర్లను కేటాయించే విషయమై రిజిస్ట్రార్ వివక్ష కనబరుస్తున్నారంటూ కొందరు డైరెక్టర్లు ఆరోపణలు చేశారు. వాదోపవాదాలు తారాస్థాయికి చేరడంతో ప్రశాంతంగా మొదలైన సమావేశం కాస్తా రసాభాసగా మారింది. వర్సిటీ రెక్టార్ జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో కాసేపటికి గొడవ సద్దుమణిగింది. కాగా, రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన సమావేశానికి నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు.

ఉత్సాహంగా క్రీడోత్సవం



క్రీడాకారులను అభినందిస్తున్న రవియాదవ్, నిర్వాహకులు

గచ్చిబౌలి, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): శేరిలింగంపల్లి నియోజకవర్గం పరిధిలోని వట్టినాగులపల్లి సురభి యువసేన ఆధ్వర్యంలో సురభీ ప్రీమియర్ లీగ్ - 18వ క్రీడోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బీఆర్ఎస్ నియోజకవర్గ సీనియర్ నాయకుడు బీఆర్ఎస్ గ్రేటర్ హైదరాబాద్ మాజీ ఉపాధ్యక్షుడు రవియాదవ్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. భవిష్యత్‌లో ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించాలని ఈ సందర్భంగా నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.



సీసీ రోడ్డు పనులు పరిశీలిస్తున్న కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్‌గౌడ్



సుభాష్‌చంద్రబోస్ కాలనీలో ఎయిర్‌టెక్ మెషీన్‌తో మ్యాన్‌హోల్‌ను క్లీన్ చేస్తున్న దృశ్యం

సీసీ రోడ్డు పనులను పరిశీలించిన కార్పొరేటర్

హైదర్‌నగర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): ఆల్విన్‌కాలనీ డివిజన్‌లోని ఉప ముళ్లపూడి ప్రధాన రహదారి ఎల్లమ్మచెరువు వద్ద జరుగుతున్న సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం కార్పొరేటర్ వెంకటేష్‌గౌడ్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డివిజన్ పరిధిలోని ప్రతి కాలనీలో సీసీ రోడ్లు నిర్మిస్తున్నామని, ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యం కల్పించేందుకు కృషి చేస్తున్నామన్నారు. నాణ్యత ప్రమాణాలతో పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని ఆయన కాంట్రాక్టర్‌కు సూచించారు. రోడ్డు పనులు సగానికి పైగా పూర్తయ్యాయని, త్వరలోనే వినియోగంలోకి తీసుకొస్తామని కార్పొరేటర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొడ్ల రామకృష్ణగౌడ్, సమ్మారెడ్డి, పోశెట్టిగౌడ్ తదితరులు పాల్గొన్నారు.

సీవరేజ్ సమస్యకు పరిష్కారం..

ఆల్విన్‌కాలనీ డివిజన్ పరిధిలోని సుభాష్‌చంద్రబోస్ కాలనీలో భూగర్భ డ్రైనేజీ సమస్య ఉందని స్థానికులు ఫిర్యాదు చేయడంతో ఎర్రబెల్లి సతీష్‌రావు వాటర్ వర్క్స్ మేనేజర్‌తో మాట్లాడి సమస్యను పరిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. డ్రైనేజీ సమస్య తన దృష్టికి రావడంతో అధికారులతో మాట్లాడి పరిష్కరించామన్నారు.

జల్సాల కోసం చోరీలు

నిందితుడి అరెస్ట్ ● కారు, మూడు ద్విచక్రవాహనాలు స్వాధీనం



కేసు వివరాలను వెల్లడిస్తున్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు, పక్కన క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి తదితరులు



స్వాధీనం చేసుకున్న వాహనాలు

చాదర్‌ఘాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం చోరీలు చేస్తున్న వ్యక్తిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేశారు. అతడి నుంచి చోరీ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. గోల్కొండ ఫోర్ట్ వద్ద నివసిస్తున్న సయ్యద్ సాహిల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడడంతో వచ్చిన డబ్బు సరిపోకపోవడంతో వాహనాలను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్‌ల పరిధుల్లో వాహనాల దొంగతనాల కేసుల్లో అరెస్ట్ అయి జైలుకెళ్లాడు. అయినా అతడి తీరులో మార్పు రాలేదు. జైలు నుంచి విడుదలైన తర్వాత వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. సాహిల్ దొంగిలించిన యమహా బైక్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. వాహన పత్రాలను చూపించకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా.. చైతన్యపురి పీఎస్ పరిధిలో రెండు వాహనాలు, దోమలగూడలో మరో రెండు, మాదాపూర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్టు అంగీకరించాడు. అతడి నుంచి కారు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సాహిల్‌పై 17 కేసులున్నాయన్నారు. క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సమస్యలకు నిలయం గ్రంథాలయం

- విద్యార్థులకు పోటీ పరీక్షల పుస్తకాల కొరత
- తాగడానికి మంచినీరు కరువు ● అందరికీ ఒకే వాష్ రూమ్


గ్రంథాలయ భవనం

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ గ్రామంలోని గ్రంథాలయం సమస్యల నిలయంగా మారింది. సీనియర్ సిటిజన్స్ భవనం మొదటి అంతస్తులో ఈ గ్రంథాలయం నడుస్తోంది. సరైన సౌకర్యాలు లేక పాఠకులు రోజురోజుకు తగ్గిపోతున్నారు. ప్రభుత్వం ఆధీనంలో గ్రంథాలయాన్ని సుమారు 15 సంవత్సరాలుగా ఇక్కడ నిర్వహిస్తున్నారు. మారుతున్న కాలానికి అనుగుణంగా మార్పులు చేయకపోవడం, పాతపద్ధతినే అమలు చేయడం వల్ల గ్రంథాలయానికి రావడానికి పాఠకులు ఆసక్తి చూపడం లేదు.

మాధ్యమాలు పెరిగిపోవడమే

ఎక్కడ ఏవార్త జరిగినా నిమిషాల్లో సోషల్ మీడియాలో ప్రత్యక్షం అవుతుంది. ప్రపంచం మొత్తం సెల్‌ఫోన్‌లో నిక్షిప్తం కావడంతో ఫోన్ తెరిస్తే ప్రపంచ సమాచారం తెలిసిపోతుంది. దీని కారణంగా పేపర్స్, బుక్స్ చదివేంత తీరిక ప్రజల్లో కొరవడింది. ప్రతి సంవత్సరం ఇంటి పన్నులతో పాటు గ్రంథాలయం పన్ను వసూలు చేసే అధికారులు గ్రంథాలయంలో వసతులు కల్పించడంలో మీనమేషాలు లెక్కిస్తున్నారని పాఠకులు ఆరోపిస్తున్నారు.

వసతుల లేమి

గ్రంథాలయంలో హాల్ చిన్నదిగా ఉండటంతో ఎక్కువమంది పాఠకులు కూర్చోవడానికి స్థలం లేక ఇబ్బందులు పడుతున్నారు. ఇక్కడ తాగడానికి మంచినీరు, జంట్స్‌కు, లేడీస్‌కి కలిపి ఒకే వాష్‌రూం ఉండటం వంటివి ఇక్కడ ప్రజలను వేధిస్తున్న సమస్యలు. దీనికి అనుగుణంగా పోటీ పరీక్షలకు ప్రిపేరయ్యే విద్యార్థులు చదువుకోడానికి సంబంధిత పుస్తకాలు లభించడంలేదు. దీంతో గ్రంధాలయానికి వచ్చే విద్యార్థుల సంఖ్య కూడా తగ్గిపోతోంది. కేవలం దినపత్రికలు మాత్రమే వస్తున్నాయి. దీంతోపాటు గ్రంథాలయంలో చెత్త పేరుకుపోయి అపరిశుభ్రంగా మారింది. ఇప్పటికైనా అధికారులు, సిబ్బంది పాఠకులకు అవసరమైన వాతావరణం కల్పించి గ్రంథాలయానికి వచ్చేవిధంగా చూడాలని చేయాలని స్థానికులు కోరుతున్నారు.

పోటీ పరీక్షల మెటీరియల్ తేవాలి



నేను గ్రూప్- 2కు ప్రిపేర్ అవుతున్నాను. బయట నుంచి మెటీరియల్ తెచ్చుకోవడం కష్టంగా మారింది. కనీసం స్థానిక గ్రంథాలయంలో సేకరిద్దామనుకొంటే సరైన పుస్తకాలు లభించక ఇబ్బంది పడుతున్నాను. కంప్యూటర్ ఏర్పాటుచేసి నెట్ కనెక్షన్‌ను ఇవ్వాలి.

– వెంకటేశ్వర్రావు, చింతల్


చదువుకుంటున్న పాఠకులు


అధ్వానంగా ఉన్న టాయిలెట్

అధ్వానంగా అంతర్గత రోడ్లు

- పనులు చేశారు.. ప్యాచ్‌వర్క్ మరిచారు
- పట్టించుకోని పాలకులు, అధికారులు


నాలాను సగం వరకే కట్టి వదిలేసిన దృశ్యం


వాజ్‌పాయినగర్ మొదటి రోడ్డు దుస్థితి


మట్టితో ఎగుడు దిగుడుగా ప్రసూననగర్ నుంచి వాజ్‌పాయినగర్ వెళ్లే రోడ్డు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి) కుత్బుల్లాపూర్ సర్కిల్ వాజ్‌పాయినగర్ మొదటి రోడ్డులో గత రెండు సంవత్సరాల క్రితం ఇంజనీరింగ్ శాఖాధికారులు రోడ్డును తవ్వి డ్రైనేజీ, తాగునీటి పైప్‌లైన్లను వేశారు. కానీ వాటికి ప్యాచ్ పనులు చేయకుండా వదిలేశారు. అదేవిధంగా ప్రసూననగర్ నుంచి వాజపాయినగర్ వెళ్లే రోడ్డులో వరదనీటి కాలువ పూడిపోయిందని, అక్కడ కొత్త కాలువ నిర్మించాలని జీహెచ్ఎంసీ అధికారులు ప్రతిపాదనలు రూపొందించారు.

సగం వరకు మాత్రమే వరద కాలువను నిర్మించి వదిలేశారు. దీంతో ఆ రోడ్డు మీదుగా వెళ్లేందుకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు. సంవత్సరం క్రితం బస్తీలోని అన్ని రోడ్లను వేయిస్తున్నామని ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, కార్పొరేటర్లు పనులు ప్రారంభించినప్పటికీ పనులు జరుగకపోవడంపై ప్రజలు నవ్వుకుంటున్నారు. పాలకులు పట్టించుకోరని, అధికారులు బస్తీలకు వచ్చింది లేదని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా స్పందించి సమస్యలను పరిష్కరించాలని కోరుతున్నారు.

ఈ విషయంపై కుత్బుల్లాపూర్ డివిజన్ ఏఈ మల్లారెడ్డిని వివరణ కోరగా... బస్తీ పైభాగంలో పనులను చేయించేందుకు వెళ్లగా కొందరు అభ్యంతరం చెప్పారని అన్నారు. వారితో చర్చించిన అనంతరం పనులను ప్రారంభించి సమస్యకు పరిష్కారం చూపుతామన్నారు.

ఆటల పోటీలు నిర్వహించడం అభినందనీయం

జీడిమెట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): చిన్నా పెద్దా తారతమ్యం లేకుండా ఆటల పోటీలను నిర్వహించడం అభినందనీయమని ఆర్టీసీ సికింద్రాబాద్ రీజనల్ మేనేజర్ రాజశేఖర్ అన్నారు. జీడిమెట్ల డిపోలో కార్తీక వన భోజనాల ముగింపుకు ఆయన, ఆర్ఎం కవిత ముఖ్యఅతిథులుగా హాజరై డిపోలో నిర్వహించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలను తిలకించారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ ఆంజనేయులు, ఏఎంటీ నీలమణి, ఎంఎఫ్ సందీప్, ఉద్యోగస్తులు పాల్గొన్నారు.

హిల్‌కౌంటి విల్లా ఓనర్స్ కార్యవర్గం ఎన్నిక

నిజాంపేట్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని హిల్‌కౌంటి విల్లా ఓనర్స్ మ్యూచువల్ ఎయిడెడ్ కో-ఆపరేటివ్ సొసైటీ నూతన కార్యవర్గాన్ని బుధవారం ఎన్నుకొన్నారు. మ్యాక్ సొసైటీలోకి హిల్‌కౌంటి మారిన తర్వాత మొదటిసారి ఎన్నికలను నిర్వహించారు. అధ్యక్షులుగా కె. రాజేందర్‌రెడ్డి, కార్యదర్శిగా పి.శివప్రసాద్,ఉపాధ్యక్షునిగా వైఎల్.శివకుమార్, కోశాధికారిగా సిహెచ్.శ్రీదేవిలను ఎన్నుకొన్నారు.

కబ్జాదారులపై కేసు

జీడిమెట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ మండలం జగద్గిరిగుట్ట ప్రాంతంలోని సర్వే నంబర్ 348/1లోని భూదేవి హిల్స్ ప్రాంతంలో కొందరు వ్యక్తులు ప్రభుత్వ స్థలాన్ని కబ్జాచేస్తున్నారని బీజేపీ నాయకులు ఆకుల సతీష్ మండల రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదు మేరకు ఆర్ఐ కలీమ్ అక్కడికి చేరుకుని పరిశీలించి జేసీబీని స్వాధీనం చేసుకుని, డ్రైవర్‌పై పోలీసు కేసు నమోదు చేశారు. కబ్జాలకు పాల్పడేవారిపై చర్యలు తీసుకుంటామన్నారు.

బదిలీ అయినా.. కదలని అధికారులు

జీడిమెట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల టీజీఐఐసీ కార్యాలయంలో ఏళ్ల తరబడి పనిచేస్తున్న కొందరు అధికారులు, సిబ్బంది బదిలీలైనా సీట్లు వదిలి కదలడంలేదు. దీనికి కారణం జీడిమెట్ల ప్రాంతంలో వీరు చెప్పింది వేదంగా నడుస్తుండటం, రెండు చేతులా ఆదాయం వస్తుండటంతో ఇక్కడ నుంచి కదలటానికి వీరు ఇష్టపడటం లేదని తెలుస్తుంది. మేడ్చల్ మల్కాజిగిరి ప్రాంతంలో పెద్దఎత్తున పారిశ్రామికీకరణ జరగనుండటంతో ఆదాయ వనరులు ఎక్కువగా ఉంటాయని, ఈ స్థానాన్ని వదిలితే రాబడి తక్కుతుందని, అందుకే వెళ్లడం లేదని సిబ్బంది గుసగుసలాడుతున్నారు. జీడిమెట్ల, ఎస్‌వీ కోఆపరేటివ్‌సొసైటీలకు కమిషనర్లుగా వ్యవహరిస్తున్న ఇద్దరు అధికారులు బదిలీ అయినా సీటు వదిలి వెళ్లకుండా ఉండటంపై విమర్శలు వినిపిస్తున్నాయి. అదేవిధంగా గతంలో ఇక్కడ నుంచి బదిలీపై వెళ్లిన డీఈ స్థాయి అధికారులు తిరిగి అదే స్థానంలో పనిచేస్తుండటం కూడా ఆశ్చర్యానికి గురిచేస్తుంది. వీరిని తక్షణమే రిలీవ్ చేయాల్సిన జోనల్ మేనేజర్ ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని ఉద్యోగులు చర్చించుకుంటున్నారు. వీరిని ఇక్కడ నుంచి వెళ్లకుండా చేయడానికి కొందరు అనుకూలమైన కాంట్రాక్టర్లు ప్రయత్నాలు చేస్తున్నట్టు తెలుస్తుంది. ఉన్నతాధికారులు తక్షణమే బదిలీ అయిన అధికారులను తమ స్థానాలకు పంపించాల్సిన అవసరం ఉంది.


టీజీఐఐసీ కార్యాలయం

వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ వాహనం

నిజాంపేట్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్‌లోని ఏపీఆర్‌ప్రణీత్ ప్రణవ్ యాంటిలియా వెల్ఫేర్ అసోసియేషన్ వారు వృద్ధులు, దివ్యాంగుల సౌకర్యార్థం ఎలక్ట్రిక్ వాహనాన్ని కమిషనర్ షబీర్ అలీ, కార్పొరేటర్ విజయలక్ష్మి సుబ్బారావు చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు మహేష్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు, అసోసియేషన్ సభ్యులు సునీల్‌రెడ్డి, విజ్ఞాన్‌రెడ్డి , భార్గవ్‌రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సీనియర్ సిటిజన్స్ పాల్గొన్నారు.


వాహనాన్ని ప్రారంభిస్తున్న కమిషనర్ షబీర్ అలీ, కార్పొరేటర్ విజయలక్ష్మిసుబ్బారావు


పారిశుధ్య కార్మికులకు చీరలు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

ప్రభుత్వ పథకాలు పేదలకు అందేలా చూడాలి

జీడిమెట్ల, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కార్యకర్తలు, నాయకులంతా కృషిచేయాలని నియోజకవర్గం కోఆర్డినేటర్ డాక్టర్ శ్రావణ్‌కుమార్‌రెడ్డి పేర్కొన్నారు.. అలాగే ప్రభుత్వం పేద ప్రజలకు అందిస్తున్న పథకాలను సక్రమంగా అందేలా చూడాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం సంవత్సర కాలం పూర్తిచేసుకున్న సందర్భంగా జగద్గిరిగుట్టలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులకు చీరలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్, నియోజకవర్గం ఇన్‌చార్జి కొలన్ హన్మంత్‌రెడ్డి, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు గణేష్, భరత్‌గౌడ్, వరమ్మ, ఐలయ్యగౌడ్, నరేందర్‌రెడ్డి, రవి, శ్రీనివాస్ చారి, దస్తగిరిఖాన్, ఆంజనేయులు పాల్గొన్నారు.


పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న సీఐటీయూ నాయకులు లక్ష్మణ్ తదితరులు

ఆటో డ్రైవర్స్ బంద్‌ను జయప్రదం చేయాలి

షాపూర్‌నగర్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): షాపూర్‌నగర్ ఈఎస్ఐ ఆస్పత్రి ఎదురుగా ఉన్న ఆటోస్టాండ్ వద్ద సీఐటీయూ ఆటో డ్రైవర్స్ యూనియన్ సభ్యులు బుధవారం పోస్టర్‌ను ఆవిష్కరించారు. తమ న్యాయమైన సమస్యల పరిష్కారానికి డిసెంబరు 7న ఒకరోజు బంద్‌ను జయప్రదం చేయాలని వారు కోరారు. సీఐటీయూ కుత్బుల్లాపూర్ మండల కార్యదర్శి కె.లక్ష్మణ్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆటో, ట్యాక్సీ క్యాబ్‌డ్రైవర్లకు ఇచ్చిన హామీల అమలుకై రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న బంద్‌ను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ ఆటో యూనియన్ కుత్బుల్లాపూర్ మండల నాయకులు ఎస్‌కే ఖలీల్, వినయ్, సద్దాం, శ్రీనివాస్, యూనిస్, సయ్యద్ మహరాజ్, ఖాజా, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా ప్రజాపాలన విజయోత్సవాలు


జాతీయ జెండాను ఆవిష్కరిస్తున్న పి.శ్రావణ్ కుమార్‌రెడ్డి

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): జీడిమెట్ల గ్రామంలో కాంగ్రెస్ ప్రజాపాలన విజయోత్సవాల్లో భాగంగా కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాతీయ జెండాను ప్రజాపాలన విజయోత్సవాల సంబరాల కో-ఆర్డినేటర్ ఇన్‌చార్జ్ పి.శ్రావణ్ కుమార్‌రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలంగౌడ్‌లు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం రైతు సర్కార్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు శ్రావణ్‌కుమార్, శ్రీనివాస్, రంగయ్య, మధుసూధన్‌రెడ్డి, సతీష్, పావని, సుజాత, లక్ష్మి, భవాని, నాగమణిలు పాల్గొన్నారు.

మరో కార్యక్రమంలో

జీడిమెట్ల డివిజన్‌లోని జయరామ్‌నగర్‌లో సీసీ రోడ్డు పూర్తిగా దెబ్బతిన్నదని నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్‌రెడ్డి దృష్టికి స్థానికులు గత నెలలో తీసుకువచ్చారు. ఆయన ఇన్‌చార్జి మంత్రి శ్రీధర్‌బాబు ద్వారా స్పెషల్ ఫండ్ కింద నిధులు మంజూరు చేయించడంతో జయరామ్ నగర్ వాసులు శాలువాతో సత్కరించి, కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు మధుసూధన్‌రెడ్డి, నాగమణి, లక్ష్మి, నర్సింగరావు, భవాని, రేణుకా, అశ్విని, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

జల్సాల కోసం చోరీలు : నిందితుడి అరెస్ట్

- కారు, మూడు ద్విచక్ర వాహనాలు స్వాధీనం


వివరాలను వెల్లడిస్తున్న చైతన్యపురి ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు

చాదర్‌ఘాట్, డిసెంబరు 4 (ఆంధ్రజ్యోతి): జల్సాల కోసం చోరీలు చేస్తున్న వ్యక్తిని చైతన్యపురి పోలీసులు అరెస్ట్ చేసి, చోరీ చేసిన వాహనాలను స్వాధీనం చేసుకున్నారు. బుధవారం విలేకరుల సమావేశంలో ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్‌రావు వివరాలు వెల్లడించారు. గోల్కొండ ఫోర్ట్ వద్ద నివసిస్తున్న సయ్యద్ సాహిల్ కారు డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. జల్సాలకు అలవాటు పడటంతో వచ్చిన వాహనాలను దొంగిలించాలని నిర్ణయించుకున్నాడు. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ పోలీస్ కమిషనరేట్ల పరిధుల్లో వాహనాల దొంగతనాల కేసుల్లో అరెస్ట్ అయి జైలుకెళ్లాడు. జైలు నుంచి విడుదలైన తర్వాత వాహనాలను చోరీ చేయడం ప్రారంభించాడు. బుధవారం పోలీసులు వాహనాలను తనిఖీ చేస్తుండగా.. సాహిల్ దొంగిలించిన యమ హా బైక్‌పై వస్తూ అనుమానాస్పదంగా కనిపించడంతో అదుపులోకి తీసుకున్నారు. వాహన పత్రాలను చూపించకపోవడంతో అదుపులోకి తీసుకున్నారు. విచారించగా.. చైతన్యపురి పీఎస్ పరిధిలో రెండు వాహనాలు, దోమలగూడలో మరో రెండు, మాదాపూర్‌లో ఒక వాహనాన్ని దొంగిలించినట్టు అంగీకరించాడు. అతడి నుంచి కారు, మూడు బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. వీటి విలువ రూ. 15 లక్షలు ఉంటుందని పోలీసులు తెలిపారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించారు. సాహిల్‌పై 17 కేసులున్నాయన్నారు. క్రైం ఇన్‌స్పెక్టర్ గురుస్వామి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

గంజాయి విక్రయిస్తున్న ఇద్దరి అరెస్ట్

- పరారీలో మరో ఇద్దరు


నిందితులతో ఎక్సైజ్ అధికారులు

పేట్‌బషీరాబాద్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): మేడ్చల్ పరిధిలో గంజాయి విక్రయిస్తున్న ఇద్దరిని పోలీసులు అరెస్టు చేశారు. వారినుంచి రూ. 80 వేల విలువ గల ఎండు గంజాయి, రెండు సెల్ ఫోన్లు, రూ. 17 వేల నగదును స్వాధీనం చేసుకుని, మరో ఇద్దరిపై కేసు నమోదు చేశారు. మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ అధికారి షేక్ ఫజారుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం బాలానగర్, ఫత్తేనగర్ పార్థివాడకు చెందిన ఇస్లీ కవిత(37), ముస్తాఫాహుస్సేన్ (34)లు దూలిపేటకు చెందిన గాయత్రి వద్ద కిలో గంజాయిని రూ.11 వందలకు కొనుగోలు చేశారు. దానిని ముస్తాఫా హుస్సేన్‌కు, తన సోదరి వరలక్ష్మి అలియాస్ వరమ్మకు అధిక ధరలకు గంజాయిని విక్రయిస్తున్నారని సమాచారం అందుకున్న మేడ్చల్ జిల్లా ఎక్సైజ్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి కవితను, ముస్తాఫా హుస్సేన్‌ను అరెస్టు చేశారు. వారినుంచి ఒక కేజీ 5 వందల గ్రాములు దాదాపు రూ. 80 వేలు విలువ చేసే ఎండు గంజాయిని, రూ.17 వేల నగదు, రెండు సెల్ ఫోన్‌లను స్వాధీనం చేసుకొని, ఇద్దరిని అరెస్టు చేశామని తెలిపారు. గాయత్రి, వరలక్ష్మి ఇద్దరూ పరారిలో ఉన్నట్లు తెలిపారు. కవితపై ఆరు గంజాయి కేసులుఉన్నా యని, బాలానగర్ తహశీల్దార్ ముందు బైండవర్ చేసినప్పటికీ, గంజాయి కేసుల్లో పట్టు పడడంతో తహశీల్దార్ ఆదేశాల మేరకు ఆమె వద్ద నుంచి రూ.9లక్షల అపరాధ రుసుము వసూలు చేశారు. నిందితురాలి నేర ప్రవృత్తిలో మార్పు రాకుంటే కఠినమైన చట్టాలను అమలు చేస్తామని హెచ్చరించారు. ఈ దాడుల్లో మేడ్చల్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెంట్ కె. మాధవయ్య, టాస్కుఫోర్స్ ఎస్ఐ పవన్‌కుమార్‌రెడ్డి , సిబ్బంది వెంకేశ్వరరావు,సంజయ్ జ్యోతులు పాల్గొన్నారు.


సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ

ప్రజా పరిపాలనా.. ఫ్యాక్షనిస్టుల పాలనా

హామీలను అమలు చేయకుండా అడిగిన వారిపై కేసులా?

దుండిగల్, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): గండిమైసమ్మలోని మేడ్చల్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో మంత్రి హరీష్‌రావుపై ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసులపై మల్కాజ్‌గిరి బీఆర్ఎస్ పార్లమెంట్ ఇన్‌చార్జ్ రాగిడి లక్ష్మారెడ్డి, ఎమ్మెల్యేలు మాధవరపు కృష్ణారావు, ఎమ్మెల్యే కేపీ వివేకానంద్, ఎమ్మెల్సీ శంభీపూర్ రాజు, కలిసి బుధవారం విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రశ్నిస్తే, ప్రభుత్వం తప్పుడు కేసులు బనాయిస్తోందన్నారు. చక్రధర్‌గౌడ్ అనే వ్యక్తి కేసు పెడితే, ఆధారాలు లేకున్నా హరీష్‌రావుపై కేసు నమోదు చేస్తారా? అని మండిపడ్డారు. కొండగల్ నియోజకవర్గం కొండారెడ్డి పల్లిలో మాజీ సర్పంచ్ సాయిరెడ్డి తన చావుకు సీఎం, ఆయన సోదరులే కారణమని నోట్ రాసి ఆత్మహత్య చేసుకున్నారని, పోలీసులు ఇప్పటి వరకు ఎఫ్ఐఆర్ నమోదు చేయలేదన్నారు. అలాగే లగుచర్లలో గిరిజనలను ఇబ్బందులకు గురిచేసిన సీఎం సోదరుడిపై పోలీసులు ఎందుకు కేసునమోదు చేయలేదని అన్నారు. కేసీఆర్, కేటీఆర్, హరీష్‌రావులపై బుల్డోజర్లు ఎక్కిస్తామని రేవంత్‌రెడ్డి మాట్లాడుతున్నా పోలీసులు ఎందుకు కేసులు నమోదు చేయలేదని ప్రశ్నించారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేక ప్రభుత్వం చతికలపడిపోయిందని వారు పేర్కొన్నారు. బీఆర్ఎస్ పార్టీ నేతల గొంతు నొక్కాలని చూస్తే, ఊరుకునేది లేదని, ఫోన్ ట్యాపింగ్‌కు హరీష్‌రావుకు ఎలాంటి సంబంధం పేర్కొన్నారు. తక్షణమే మాజీ మంత్రి హరీష్‌రావుపై పెట్టిన బూటకపు కేసును ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు.

రేపు జేఎన్‌టీయూలో అంబేడ్కర్ వర్ధంతి

- ముఖ్య అతిథిగా హాజరుకానున్న డిప్యూటీ సీఎం భట్టి
- ఏర్పాట్లపై యూనివర్సిటీ డైరెక్టర్లతో చర్చించిన రిజిస్ట్రార్

హైదరాబాద్ సిటీ, డిసెంబరు 4(ఆంధ్రజ్యోతి): భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ వర్ధంతిని ఈ నెల 6న ఘనంగా నిర్వహించాలని జేఎన్‌టీయూ అధికారులు నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో పాల్గొనేందుకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కతో పాటు మరికొందరు ప్రభుత్వ పెద్దలు హాజరుకానున్నట్టు బుధవారం యూనివర్సిటీలో జరిగిన డైరెక్టర్ల సమావేశంలో రిజిస్ట్రార్ వెల్లడించారు. డిప్యూటీ సీఎం హోదాలో భట్టి విక్రమార్క తొలిసారి జేఎన్‌టీయూకు వస్తున్నందున వర్సిటీకి సంబంధించి దీర్ఘకాలంగా పరిష్కారంకాని అంశాలను ప్రస్తావించేందుకు వీలుగా జేఎన్ ఆడిటోరియంలో లేదా వీఐపీ లాంజ్‌లో సమావేశం ఏర్పాటుచేయాలని ఇంజనీరింగ్ అధికారులకు రిజిస్ట్రార్ సూచించారు. అలాగే, డిప్యూటీ సీఎంకు ఎన్ఎస్ఎస్ వలంటీర్లతో ఘనంగా(చప్పట్లతో) స్వాగతం పలికేలా ఏర్పాట్లు చేయాలని ఎన్ఎస్ఎస్ సమన్వయకర్తలకు ఆ బాధ్యతలు అప్పగించారు.

డ్రైవర్ల కేటాయింపులో వివక్ష..

సమావేశం ముగుస్తుండగా యూనివర్సిటీలో డైరెక్టర్ల కార్లకు డ్రైవర్లను కేటాయించే విషయమై రిజిస్ట్రార్ వివక్ష కనబరుస్తున్నారంటూ కొందరు డైరెక్టర్లు ఆరోపణలు చేశారు. వాదోపవాదాలు తారాస్థాయికి చేరడంతో ప్రశాంతంగా మొదలైన సమావేశం కాస్తా రసాభాసగా మారింది. వర్సిటీ రెక్టార్ జోక్యం చేసుకొని ఇరువర్గాలను శాంతింపజేయడంతో కాసేపటికి గొడవ సద్దుమణిగింది. కాగా, రిజిస్ట్రార్ ఏర్పాటు చేసిన సమావేశానికి నలుగురు డైరెక్టర్లు గైర్హాజరయ్యారు.

సేంద్రియ పద్ధతుల్లో మిద్దెతోట సాగు

ఆదర్శంగా నిలుస్తున్న విశ్రాంత ఉద్యోగి


బ్యాంక్‌కాలనీలోని మిద్దెతోట సాగు


కుండీలో పెరిగిన పాలకూర


పొట్లకాయల సాగు

కుత్బుల్లాపూర్, డిసెంబరు 3 (ఆంధ్రజ్యోతి): కుత్బుల్లాపూర్ సర్కిల్ బ్యాంక్‌కాలనీకి చెందిన కేంద్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగి పాతూరి సుబ్బారావు తన ఇంటి మిద్దెపై గత నాలుగు సంవత్సరాలుగా సేంద్రియ పద్ధతిలో కూరగాయలను పండిస్తున్నారు. అదేవిధంగా మునగ, ఆకు కూరలు, వాము, పసుపుతో పాటు ఇన్సులిన్, తమల పాకుతో పాటు ఆయుర్వేద మొక్కలను పెంచుతున్నారు.

ఈ మిద్దెతోటతో పగలు ఆక్సిజన్ ఇస్తూ రాత్రి కార్బన్‌డయాక్సైడ్ విడిచే స్నేక్‌ప్లాంట్‌తో పాటు చామంతి, బంతి పూలమొక్కలూ ఉన్నాయి. డ్రాగన్ ఫ్రూట్, సపోట, మామిడి వంటి పండ్ల చెట్లను పెంచుతున్నారు.

సాగు గురించి ఆయన మాటల్లో


మిద్దెతోటలో కూరగాయలను బాచుపల్లికి చెందిన కేఎన్ బయో సైన్సెస్‌కు చెందిన సుధారెడ్డి సలహాలు, సూచనలతో పండిస్తున్నాను. ఆమె సూచించిన వేపనూనె, ఫెస్ట్ ట్యాపర్స్ తీసుకుని మట్టి మిశ్రమంలో వ్యాడ్, సుడో మినీస్ ట్రై కాడర్మ విరిడి లాంటి వాటిని ఉపయోగిస్తున్నాను. వర్మి కంపోస్టు, మాగిన పశువుల ఎరువులు, మూత్రం వాడతాను. ఫెస్ట్ నివారణకు వేప నూనె, పులిసిన మజ్జిగ, బేకింగ్‌సోడ, ఫెస్ట్ డీ కంపోజర్ ద్రావణం వేస్తాను. ఇష్టంతో కష్టపడి పండించే మిద్దె తోట కూరగాయలతో తింటే ఆరోగ్యంగా ఉంటామని, కూరలు రుచికరంగా ఉంటాయన్నారు. మొదట్లో కొంత పెట్టుబడి పెట్టాల్సి వచ్చినా సుధారెడ్డి సలహాలతో పాటు తక్కువ ధరకు లభించే సేంద్రీయ మందులను వేస్తూ కూరగాయలను పండిస్తున్నానని ఆయన తెలిపారు.


కాసిన బీరకాయలు


పసుపు మొక్క


విరబూసిన బంతిపూలు


ఇన్సులిన్ మొక్క


కూరగాయలను సాగుచేస్తున్న సుబ్బారావు